కాలనీల అభివృద్ధియే ధ్యేయం : ఎమ్మెల్యే బండారి

శంకుకాలనీలో భూగర్భడ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ స్వర్ణరాజు

కాప్రా, డిసెంబర్ 18: ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీల అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని శంకుకాలనీలో రూ.10 లక్షలతో చేపట్టే భూగర్భడ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని అన్నారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బైరి నవీన్‌గౌడ్, కొప్పులకుమార్, గిల్బర్ట్, కాలనీ అధ్యక్షుడు శివయ్య, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీశ్, కేసీసీ ప్రతినిధి సంజీవరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించుకోవాలి..

మచ్చ బొల్లారంలోని జేసీహెచ్ఎల్ఎం చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 18: క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మచ్చబొల్లారంలోని జేసీహెచ్ఎల్ఎం చర్చిలో ఆయన.. క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలపట్ల ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో క్రైస్తవులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. క్రిస్మస్ పండుగకు గిఫ్ట్‌లు, హిందువులకు బతుకమ్మ చీరలు, మైనారిటీ సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంతో మత సామరస్యానికి పండుగలు ప్రతీకగా ఉండేవని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రశాంత్‌కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డోలి రమేశ్, పరమేశ్, పవన్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు..

డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సోమవారం తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, వినయ్, కోల రమేశ్, వెంకటేష్‌గౌడ్, సత్యశేఖర్, పల్లె సన్నీ – *చర్లపల్లి డిసెంబర్ 18*

ఎమ్మెల్యేను కలిసిన కార్పొరేటర్ ..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సోమవారం రామంతాపూర్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్ రావు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ప్రగతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు. – *రామంతాపూర్,డిసెంబర్ 19*

వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి

ఉప్పల్, డిసెంబర్ 18 : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ..కాలనీల్లో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సత్వరం పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, సలహాదారులు వేణుగోపాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ఓంకార్‌సింగ్, వెంకటేశ్వరరావు, సీహెచ్ చారి, సాయికుమార్, ప్రకాశ్, బాలు, శ్యామ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ల్యాప్‌టాప్‌లు, కుర్చీలు అందజేత

మల్లాపూర్, డిసెంబర్ 18 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే పరికరాలను స్వచ్ఛంద సంస్థలు అందజేయడం అభినందనీయమని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, తిరుమలనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం యూడబ్ల్యూహెచ్ ఆకృతి ప్రాజెక్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 20 ల్యాప్ టాప్‌లు, టేబుల్స్, కుర్చీలు అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదివి మంచి ర్యాంక్‌లు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా ఆకృతి ప్రాజెక్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ప్రతినిధులు భరత్‌కుమార్, శ్యామ్, నేతలు ఆహ్మద్‌గోరి, నరేందర్ పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మచ్చబొల్లారంలోని మసీదులో జరిగిన సందల్ ముబారక్ హజరత్ జిందాషాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డోలి రమేశ్, పరమేశ్, జావిద్, శోభన్, పవన్ పాల్గొన్నారు. – *మల్కాజిగిరి, డిసెంబర్ 18*

స్వచ్ఛనీరు, పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి..

రామంతాపూర్,డిసెంబర్ 18: బస్తీల్లో స్వచ్ఛనీరు, పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉప్పల్ మాంట్‌పోర్ట్ ఇనిస్టిట్యూట్‌లో సోమవారం జరిగిన చిల్డ్రన్స్ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ , ఏపీ బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ వైన్‌ఓవెన్, హైదరాబాద్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ , డీన్ హరగోపాల్ భరోసా సెంటర్స్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ మమతారఘువీర్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ, బ్రిటీష్ డిప్యూటీ హైకమిషన్ పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ నళినీ రాఘవన్ , యూఎస్ కాన్సులెట్ జనరల్ హైదరాబాద్ పబ్లిక్ ఎంగేజ్‌మెంట్ అడ్వైజర్ జోక్రిస్టోఫర్ మాంట్‌పోర్టు డైరెక్టర్ వర్గీస్ ధేకనాథ్ పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.ఈ సమావేశంలో వాటర్ , శానిటేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ వాటర్ మానిటరింగ్ సిస్టమ్ మెరుగుదల, పారిశుధ్యం, కార్మికుల సాధికారత, తదితర అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలోఎంఎస్ఐ స్థానిక ఉన్నతాధికారి బ్రదర్ సుసాయి అలంగారం, చిల్డ్రన్స్ పార్లమెంట్ కోఆర్డినేటర్స్ వాసుభానూరి, బ్రదర్ నెల్సన్ , సిస్టర్స్ నిర్మల, లూర్డ్ మేరి, డొమెస్టిక్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

బాసర క్షేత్రంలో పూజలు..

మల్కాజిగిరి, డిసెంబర్ 18: బాసర క్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో విద్యార్థులు పూజలు నిర్వహించారు. వినాయక్‌నగర్ డివిజన్, కాకతీయనగర్‌లోని శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బాసరలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు శివ శ్రీ నిర్మల సంధ్య అంబికానాథ శర్మ, డాక్టర్ వట్టికోట యాదగిరిచారి, పిన్నంశెట్టి మధు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్, దుర్గానగర్ కాలనీలో మూర్తి స్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే.. కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, స్వాములు హాజరై పూజలు చేశారు. – *మల్లాపూర్, డిసెంబర్ 18*

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 18: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగం గా సోమవారం తెల్లవారుజామున స్వామివారికి తిరుప్పావై పాశురం సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణా చార్యులు, తులసీ వెంకటరమణా చార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీవారిని దర్శించుకోవడానికి మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి రవీంద్రారెడ్డి, క్లర్కు సుధాకర్ ఏర్పాట్లు చేశారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..

అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం హోమం, ధ్వజారోహణ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మఠం వీరేశం, వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్, శ్రీనివాస్, వంశీ, గోపాల్, వెంకట్రామిరెడ్డి, శివరామకృష్ణ. రాము, నాగేశ్, నరసయ్య పాల్గొన్నారు. – *మల్కాజిగిరి, డిసెంబర్18*

త్వరగా నాలా నిర్మాణ పనులు పూర్తి చేయాలి

మల్కాజిగిరి, డిసెంబర్ 18: నాలా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. సోమవారం సర్దార్ పటేల్ నగర్‌లోని నాలా నిర్మాణ పనులను అధికారులతో కలసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ వేదకుమారి, రమేశ్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జాతీయ జట్టుకు ఎంపిక కావడం హర్షణీయం

మల్కాజిగిరి, డిసెంబర్ 18: విద్యార్థులు జాతీయ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికకావడం హర్షణీయమని లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ ,పాదర్ డాక్టర్ జోజిరెడ్డి అన్నారు. సోమవారం లయోలా కాలేజీలో ఉస్మానియా యూనివర్సిటీ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉస్మానియా యూనివర్సిటీ జట్టు జాతీయ స్థాయిలో షీల్డ్ గెలుచుకుని రావాలని కోరారు. క్రీడల పట్ల అసక్తి ఉన్న విద్యార్థులు సాయిదుర్గ, హుస్సేన్, అభిషేక్, కిరణ్, క్లారెన్స్‌లను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.